# జాహ్నవి కళాశాలలో జాబ్ మేళా



బోడుప్పల్ : జీవితంలో రాణించేందుకు అవసరమైన ఉపాధి అవకాశాలు క్రమశిక్షణతో కూడిన విద్యతో సాధ్యపడుతుందని జాహ్నవి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఎ.పరమేశ్వర్ పేర్కొన్నారు. ఆర్క్ ట్రైనింగ్ అండ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ పురపాలక సంఘం పరిధి మల్లికార్జుననగర్ కాలనీలోని 'జాహ్నవి డిగ్రీ, పీజీ కళాశాల'లో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రతిష్ఠాత్మక కంపెనీలకు చెందిన ప్రతినిధులు విద్యార్థులను ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జంట నగరాలకు చెందిన సుమారు 2 వందల మంది విద్యార్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనగా, కాగ్నిజెంట్, ఏడీపీ, కార్వీ, క్వాంటం సోల్, 360 లెర్నింగ్, ఎడ్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాడ్ సెంటర్, ఎడ్‌స్మార్ట్, లైఫ్‌సైన్స్‌లకు చెందిన కంపెనీలు ఎంపికలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ జాబ్‌మేళాలను ఉపయోగించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలను పొందేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ ఎ.లక్ష్మి, అడ్మిన్ ఎస్.రవి, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్ శ్రీవాణి, కౌసల్య, స్వప్న, ప్రతిమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



భాష్యం డిగ్రీ, పీజీ కళాశాలలో
జాబ్‌మేళా నిర్వహిస్తున్న దృశ్యం

కృష్ణ, పలువురు పాల్గొన్నారు

**యాప్స్ ట్రైనింగ్, సొల్యూషన్స్ ఆధ్వర్యంలో..**

మేదిపల్లి: యాప్స్ ట్రైనింగ్, సొల్యూషన్స్ ఆధ్వర్యంలో పోచమ్మపల్లిలోని భాష్యం డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలు కార్వీ, ఏజీస్, హెచ్‌సీఎల్, కార్వీ, ఎసెంట్రిక్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ వసుశ్రీకర్ మాట్లాడుతూ.. ఈ మేళాకు మొత్తం 300 మంది విద్యార్థులు హాజరయ్యారని భవిష్యత్‌లో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, లక్ష్మీ పతి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నేషనల్ శ్రీనివాస్, కొల్లి పాల్గొన్నారు.